

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


# నేడు ముక్కోటి ఏకాదశి..!

## ముస్తాబైన వైష్ణవాలయాలు

## తెల్లవారుజాము నుంచే స్వామి వారి దర్శనాలు

## ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి1, ప్రభాతవార్త:** ముక్కోటి ఏకాదశికి ఆలయాలు ముస్తాబవుతున్నాయి. వైష్ణవాలయాలకు భక్తులు వేలాదిగా తరలిరానున్న నేపథ్యంలో తెల్లవారుజామునుంచే దర్శనభాగ్యం కల్పించనున్నారు. ఉమ్మడి జిల్లాలోని ప్రధాన ఆలయాలు కురుమూర్తి, మన్యంకొండ, వట్టెం, గంగాపూర్ చెన్నకేశవస్వామి, జడ్చర్లలోని వేంకటేశ్వరస్వామితో పాటు ఇతర ప్రధాన ఆలయాల్లో ఆలయ అధికారులు, అర్చకులు ఏర్పాట్లు చేశారు. సోమవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామి ఉత్తర ద్వారంగా దర్శనం కల్పించనున్నారు. ముక్కోటి ఏకాదశికి ప్రత్యేకత ఉన్నది. అందుకే ఈరోజు దర్శనభాగ్యం చేసుకుంటే అన్నిరకాల మంచి జరుగుతుందని భక్తుల విశ్వాసం.



**ఇదీ ఏకాదశి నేపథ్యం**

ఏడాదికి 24 ఏకాదశులు వస్తాయి. సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశి అంటారు. సూర్యుడు ధనుస్సులోకి ప్రవేశించిన అనంతరం మకర సంక్రమణం జరిగే మార్గం మధ్య ముక్కోటి ఏకాదశి వస్తుంది. ఈరోజు వైకుంఠ ఆలయాలు తెరుచుకోని ఉంటాయని వైష్ణవాలయాల్లో ఉత్తర ద్వారం ద్వారా దర్శనం కోసం భక్తులు తెల్లవారు జామునుంచే వేచి ఉంటారు. ఈరోజు మహావిష్ణువు గరుడ వాహనాన్ని అధిష్టించి మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి దర్శనమిస్తాడు కాబట్టే ముక్కోటి ఏకాదశి అని పేరు వచ్చిందని పురాణాలు చెబుతున్నాయి. ఈ ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులకు సమానమని అందుకే ఇంత ప్రాముఖ్యత చోటుచేసుకున్నందునా భక్తులు తెల్లవారకముందే స్నానమాచరించి దర్శనానికి వెళ్తుంటారు.

**ఉపవాస దీక్ష..**

విష్ణు పురాణం ప్రకారం వైకుంఠ ఏకాదశి రోజు ఉపవాసం చేయడం సంవ్సతరంలో మిగిలిన 23 ఏకాదశుల్లో ఉపవాసం చేయడంతో సమానం. ఉప అంటే దగ్గరగా, వాసం అంటే ఉండడం. అంటే దైవానికి దగ్గరగా ఉండడం అని దీని అర్థం. ఈరోజు చాలావరకు ఉపవాసం ఉంటారు. తులసీ తీర్థం తప్పా వేరే ఏ ఇతర ఘన, ద్రవ పదార్థాలు తీసుకోకుంటే నిష్టతో ఉపవాసం ఉంటే మోక్షం కలుగుతుందని, పాపా విముక్తులవుతారని భక్తుల నమ్మకం. చెడు ఆలోచనలు లేకుండా, అబద్దాలు కూడా ఆడకుండా, రాత్రంతా జాగరణ చేస్తూ..రాత్రి నిద్రాహారులై ఉంటే ఉపవాసం ఫలితం దక్కుతుందని శాస్త్రాలు చెబుతున్నాయి. ఈరోజు విష్ణువుకు ప్రత్యేక పూజలు వ్రతాలు, ధ్యానం చేస్తారు.

**భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశాం**

మన్యంకొండపై భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశాం. జనవరి 1 కావడంతో ఆదివారం కూడా భక్తులు వేలాదిగా తరలివచ్చారు. ఆలయ పరిసరాలన్నీ కిటకిటలాడాయి. సోమవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా అన్ని రకాల ఏర్పాట్లు చేశాం. క్యూలైన్, భక్తులు స్నానమాచరించే కోనేరు వద్ద వసతులు కల్పించాం. తెల్లవారుజాము నుంచే దర్శనం కల్పించేందుకు చర్యలు తీసుకున్నాం.

**శ్రీనివాసరాజు, ఈవో, మన్యంకొండ దేవస్థానం**



లబ్ధిదారులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి, కలెక్టర్ షేక్‌యాస్మిన్ భాష

# దేశానికి ఆదర్శం..

# తెలంగాణ పథకాలు..!



లబ్ధిదారులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి, కలెక్టర్ షేక్‌యాస్మిన్ భాష



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి, అచలపక్ష నాయకులు సతీష్ యాదవ్

### వ్యవసాయ రంగాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది..

### పారదర్శకంగా తెలంగాణ ప్రభుత్వ పాలన..

### రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.

**వనపర్తి ప్రతినిధి, జనవరి 01 ప్రభాతవార్త:** వ్యవసాయ రంగాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆదివారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. నూతన సంవత్సరం రోజున వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 238 మంది ముఖ్య మంత్రి సహాయ నిధి లబ్దిదారులకు సుమారు రూ.67లక్షల విలువైన చెక్కులను మంత్రి పంపిణీ చేసి మంత్రి లబ్దిదారులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్దే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పలు సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి పారదర్శకంగా తెలంగాణ ప్రభుత్వ పాలన చేస్తున్నారని అన్నారు.

అనారోగ్యానికి గురై కార్పోరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకుంటున్న రోగులకు దరఖాస్తు చేసుకున్న ప్రతి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి సాయం అందుతుందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగాత తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలను జాగృతం చేస్తున్నారని అన్నారు. విద్యా, వైద్యం వ్యవసాయ రంగాలను అభివృద్ధి చేసి ప్రజలకు ఉపాధి పెంచే ప్రయత్నాన్ని తెలంగాణ ప్రభుత్వం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టి ప్రజలకు ఉపాధి దూరం చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక శాతం వ్యవసాయం మీద ఆదారపడిన కుటుంబాలు ఉన్నాయని వ్యవసాయరంగాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా చేస్తుందని తెలిపారు. అవినీతి విద్వేషాలతో బీజేపీ పార్టీ ప్రజలను మోసం చేస్తూ అధికారంలోకి వచ్చే ప్రయత్నం చేస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ పాలన, సంక్షేమ ప్రభుత్వ పాలనగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, కోళ్ల వెంకటేష్, టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సీఎం సహాయ నిధి చెక్కులను అందజేస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

అఖిల పక్ష ఐక్యవేదిక సభ్యులు సమాజాభివృద్ధికి కృషి చేయాలి..

వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. అచలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా ముఖచిత్ర క్యాలెండర్ ఆవిష్కరణను ఆదివారం వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అచలపక్ష నాయకులు రాబోయే రోజుల్లో మంచి కార్యక్రమాలను నిర్వహించి సమాజాభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. అచలపక్ష ఐక్యవేది అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ అచలపక్ష ఐక్యవేదిక చేస్తున్న కార్యక్రమాలు ఏ పార్టీకి, ఏ వ్యక్తికి వ్యతిరేకం కాదని అన్నారు. సమాజంలో జరుగుతున్న కొన్ని లోపాలను సరిదిద్దడానికి అహర్నిశలు కృషి చేస్తున్నామని అన్నారు. అచల పక్ష నాయకులు ప్రజల సమస్యలపై పోరాడుతుంటారని, ప్రజలకు వెన్నంటి ఉంటామని అన్నారు. ప్రజా సమస్యలు అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములను వెలికి తీస్తూ అభివృద్ధి కి సహకరిస్తున్న వారిని అభినందిస్తామని అన్నారు. కార్యక్రమంలో అచలపక్ష ఐక్యవేదిక నాయకులు వెంకటేష్, రాములు, రమేష్, గోపాలకృష్ణ నాయుడు, సతీష్, చంద్రయ్య, గొర్లపెంపకందారుల సంఘం కురుమూర్తి, కందూరు చంద్రయ్య, ఉంగ్లం తిరుమల్, యోగానందారెడ్డి, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్..

శ్రీరంగాపురంలో... మండల పరిధిలోని నాగరాల గ్రామానికి సంబందించిన 7మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యలయంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ దవఖానాల్లో వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమతలేని నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారిందని అన్నారు. రాష్ట్రంలోనే సీఎంఆర్ఎఫ్ మంజూరులో వనపర్తి నియోజకవర్గం మొదటి స్థానంలో ఉందన్నారు. లబ్దిదారులు గుంటి గోపాల కు రూ.1లక్ష50వేలు, గుంటి వెంకటమ్మ రూ.17,500, చాకలి ఎల్లమ్మ రూ.35వేలు, గొల్ల కురుమయ్య రూ.32,500, బీసం కొండారెడ్డి రూ.38వేలు, ప్రశాంత్ సాగర్ రూ.14వేల, శ్రీపురం చెన్నమ్మ రూ.20వేల చెక్కులను అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఎంపీపీ ఆర్.గాయిత్రి పృధ్వీరాజ్, నాగరాల సర్పంచ్ జి.నిర్మలరాధాకృష్ణ, వైస్ ఎంపీపీ మహేశ్వర్ రెడ్డి, అంగడి కృష్ణయ్య, రాజబాబు, ఆనంద్ రెడ్డి, మండల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# రెడ్‌క్రాస్ సేవల విస్తరణకు నిధులు..!

### వృద్ధాశ్రమానికి రూ. 10లక్షలు

### రెడ్‌క్రాస్ విద్యానిధికి రూ. 6.60 లక్షలు

### నూతన సంవత్సర వేడుకల్లో కలెక్టర్ వెంకట్రావు వెల్లడి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 01 ప్రభాతవార్త :** జిల్లాలో రెడ్‌క్రాస్ సేవలు విస్తరించేందుకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు వెల్లడించారు. రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్‌లోని రెడ్‌క్రాస్ సన్నిధి ఆశ్రమంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలకు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు ఆయన సతీమణి రాజేశ్వరితో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కేక్ కట్‌చేశారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు, దుప్పట్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో జరిగిన యోగా పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, జ్ఞాపికలు, మెడల్స్‌లను ప్రధానం చేశారు. అనంతరం రెడ్‌క్రాస్ ఛైర్మన్ లయన్ నటరాజ్ అధ్యక్షతన జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో కలెక్టర్ మాట్లాడుతూ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమం నిర్వహణకు సంపూర్ణ సహకారం అందిస్తానని అందుకుగాను రూ. 10 లక్షలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు చేయూతనిచ్చేందుకు ఏర్పాటు చేసిన రెడ్‌క్రాస్ విద్యానిధికి ఈ ఏడాది కూడా రూ. 5 లక్షలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా తన కుమార్తె విదేశాల్లో చదువుతూ ఉద్యోగం చేస్తూ పొదుపు చేసుకున్న ఒక లక్ష 60 వేలను కూడా రెడ్‌క్రాస్ విద్యానిధికి అందిస్తున్నట్లు తెలిపారు. రెడ్‌క్రాస్, యూత్ రెడ్‌క్రాస్, జూనియర్ రెడ్‌క్రాస్‌ల ద్వారా అందిస్తున్న సేవలకుగాను రాష్ట్ర స్థాయిలో 23 అవార్డులు రావడం అభినందనీయమన్నారు. రెడ్‌క్రాస్ ఛైర్మన్ లయన్ నటరాజ్ మాట్లాడుతూ రాష్ట్రమంత్రి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా కలెక్టర్‌ల సహకారంతో రెడ్‌క్రాస్ ద్వారా పేదలకు అన్ని విధాలా చేయూతనిస్తున్నట్లు తెలిపారు. రెడ్‌క్రాస్‌కు 500ల దుప్పట్లు అందజేసిన రి న్యూపవర్ ప్రతినిధులు వెంకటరాజు, క్రాంతికుమార్‌రెడ్డిలను, అదేవిధంగా సన్నిధి ఆశ్రమానికి రూ. 30 వేల విలువ చేసే ఫర్నీచర్ అందజేసిన చంద్రకళరెడ్డి దంపతులను కలెక్టర్ ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ వైస్ ఛైర్మన్ డా. శ్యాముల్, కోశాధికారి జగపతిరావు, మేనేజింగ్ కమిటి సభ్యులు డా. విష్ణుజనార్ధన్, జి. రమణయ్య, జూనియర్ రెడ్‌క్రాస్ సమన్వయకర్తలు అశ్విని చంద్రశేఖర్, పి. బాలలింగయ్య, మేనేజర్ గాంధి, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్మ, వసుంధర, భావన పాల్గొన్నారు.





ఆశ్రమంలో కేక్ కట్‌చేసి చిన్నారులకు తినిపిస్తున్న కలెక్టర్ దంపతులు



చిన్నారులకు పండ్లు అందజేస్తున్న కలెక్టర్ దంపతులు



విద్యార్థికి సర్టిఫికెట్ అందజేస్తున్న కలెక్టర్



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు





ండ్‌క్రాస్, ఆశ్రమ సిబ్బందితో కలెక్టర్



ఆశ్రమానికి ఫర్నీచర్‌ను అందజేస్తున్న దృశ్యం



కలెక్టర్‌కు మొక్కను అందజేస్తున్న చిన్నారి



కక్ కట్‌చేస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్లు

# ఇటుక బట్టీలతో పర్యావరణానికి తూట్లు..

### అడ్డగోలుగా ఇటుక బట్టీ తయారు కేంద్రాలు..

### కట్టెల కోసం చెట్ల నరికివేత..

### రహదారి పక్కనే ఇటుక బట్టీలు..ప్రయాణికుల ఇక్కట్లు..

### అధికార యంత్రాంగం ప్రేక్షకపాత్ర

**ఖిల్లాఘణపురం, జనవరి 01 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గ్రామాల్లో ప్రభుత్వ శాఖ నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఇష్టారీతిగా నిబంధనలకు తిలోదకాలు ఇస్తూ ధనార్జనే ధ్యేయంగా నెంబర్ ఇటుక మట్టి తయారు కేంద్రాలను ఏర్పాటు చేసుకున్నారు. అడ్డగోలు ఇటుక తయారు కేంద్రాలతో పర్యావరణానికి తూట్లు పొడుస్తున్నారని పర్యావరణ ప్రేమికులు ఆరోఇస్తున్నారు. మండల పరిధిలోని గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీల నిర్వహణ జోరుగా కొనసాగుతుంది బట్టీల నిర్వహణకు మట్టిని అక్రమంగా తరలిస్తూ ఇటుకను కాల్చడానికి యదేచ్ఛగా చెట్టు నరికి వేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తున్నాయి. ప్రధాన రహదారులకు సమీపంలో ఇటుక బట్టీల ఏర్పాటుతో పొగదమ్ము ధూళి పెరగడంతో వాయు కాలుష్యం ఏర్పడి ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బట్టీల ద్వారా వచ్చే పొగ వల్ల శ్వాసకోశ సంబందిత వ్యాధులు వస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. నిరంతరం పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తూ చోద్యం చూస్తున్నారు. ప్రస్తుతరనంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం భవనాల నిర్మాణం పెరగడంతో ధనార్జనే ధ్యేయంగా బట్టి నిర్వాహకులు నాణ్యత ప్రమాణాలకు పాతరవేసి ఇటుక పెల్లల తయారీలో నాణ్యత పాటించడం లేదని విమర్శలు వస్తున్నాయి. నాసిరకం మట్టితో ఇతర ప్రాంతాల నుండి తీసుకొచ్చిన కూలీలతో ఇటుకను తయారు చేస్తున్నారు. నిబంధన ప్రకారం ఇటుక పొడువు 200మీమీ అడ్డం 110ఎంఎం నిలువు 70ఎంఎం ఉండాలని మండల పరిధిలోని బట్టిల్లో చిన్న సైజు ఇటుకలను తయారు చేసి వినియోగదారులను మోసం చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇటుకబట్టీల నిర్వాహనకు కేంద్ర మార్గదర్శకాలను విడుదల చేసిన నేపథ్యంలో ప్రభుత్వాధికారులు నిబంధనల ప్రకారం పర్యవేక్షణ చేయాల్సిన ఆవశ్యకత ఉంది రహదారి పక్కనే ఇటుక బట్టీలను ఏర్పాటు చేయడం వలర పొగదుమ్ము ధూళితో రోడ్లుకమ్ముక్కుపోయిన వాహనదారులకు ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం హరితహారంలో భాగంగా కోట్లాది రూపాయలు వెచ్చించి మొక్కలను ఏపుగా పెంచి చెట్ల ద్వారా పర్యావరణాన్ని కాపాడాలని నిరంతరం కృషి చేస్తుంటే ఇటుకను కాల్చడానికి నిర్వాహకులు కలపను వినియోగిస్తున్నారు. చెట్లను నరకాలంటే అటవీశాఖ అధికారుల అనుమతులు తప్పనిసరిగా ఉండాలి పంట పొలాల్లో అడవి ప్రాంతాల్లో చెట్లను ఇష్టారీతిగా నరికి కలపను తరలిస్తున్నరు. ఇటుకబట్టీలను కాల్చడానికి టన్నుల కొద్దీ కలపను వినియోగిస్తున్నారు. పర్యావరణ విఘాంతం కలగకండా అధికారులు అలసత్వాన్ని వీడి నిబంధనల ప్రకారం ఇటుకల తయారుచేసే విధంగా చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉంది. ఇటుకల తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కేంద్రం నిబంధనలు పాటిస్తూ ఇటుకల్లో సరియైన సైజులో నాణ్యతవంతగా తయారు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.





అప్పుల భారం మోస్తూ ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్న వారికి కనీసం నష్టం జరగకుండా చూసుకోవాల్సిన బాద్యత ప్రభుత్వ అధికారులదేనని భవన నిర్మాణికులు ఆకాంక్షిస్తున్నారు. ఇటుక తయారీ కేంద్రాల అనుమతులపై తహసిల్దార్ భానుప్రకాస్ ను వివరణ కోరగా అనుమతులు తీసుకున్న విషయం తెలియదని దాట వేసే సమాధానం చెప్పడం కొసమెరుపు.

## ఈనెల 11,12 తేదీల్లో ఉమ్మడి జిల్లా అథ్లెటిక్ పోటీలు..



**ఖిల్లాఘణపురం,జనవరి 01 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని క్రీడా మైదానంలో ఈనెల 11,12 వ తేదీల్లో ఉమ్మడి జిల్లా అథ్లెటిక్ ఆటల పోటీలు నిర్వహిస్తున్న ఆదివారం పీఈటీ దేవేందర్ తెలిపారు. గతంలో మండల పరిధిలోని క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణించారని గుర్తు చేశారు. నేడు యువత విద్యార్థులు మత్తు పానీయాలకు చెడు అలవాట్లకు బానిసలుగా మారి ఆటలకు దూరవము తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటల ద్వారా శారీరక ఎదుగుదల ఉంటుందని అభిప్రాయపడ్డారు. క్రీడల్లో మంచి ప్రతిభ నుండి ఆర్థికంగా ఇబ్బందులతో క్రీడాకారులు దూరవుతున్నారని అన్నారు. క్రీడల కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు పొందుతున్న ఉద్యోగులు ఉన్నారని గుర్తు చేశారు. 2003వ సంవత్సరంలో క్రాంతి క్రీడా అసోసియేషన్ స్థాపించి చాలామంది క్రీడాకారులకు ప్రోత్సాహకంగా మారామని అన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా అథ్లెటిక్ పోటీల్లో 14 సంవత్సరాల నుండి 16 సంవత్సరాలు, 18-20 సంవత్సరాల వయసుల వారీగా రన్నింగ్,ల ఆంగ్ జంప్, షాట్‌పుట్ విభాగాల్లో క్రీడలు నిర్వహిస్తామని అన్నారు. ఈ ఈవెంట్ ను నిర్వహించడానికి దాతలు సహకరించాలని కోరారు. క్రీడాలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని ఆకాంక్షించారు.

## వైకుంఠ ఏకాదశికి ఆలయాలు ముస్తాబు..



**బిజినేపల్లి, జనవరి 01 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పాలెం బిజినేపల్లి తదితర గ్రామాల్లోని వైష్ణవ ఆలయాలలో ముక్కోటి ఏకాదశి ఉత్తరద్వార దర్శనం కోసం ఏర్పాట్లు చేసి ఆలయాలను అలంకరించి ఆలయ నిర్వాహకులు ముస్తాబు చేశారు. సోమవారం తెల్లవారుమున నాలుగు గంటలకు ప్రారంభమయ్యే ఉత్తరద్వార దర్శనానికి జిల్లా నలుమూలల నుంచి ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నిఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఆయా ఆలయ కమిటీల సభ్యులు పేర్కొన్నారు. ఆలయ సిబ్బందికి ఆయా గ్రామాల్లోని మహిళలు, సామాజిక కార్యకర్తలు, యువకులు, పెద్దలు తమవంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## మన్యంకొండలో స్వామివారికి భక్తుల పూజలు..

### జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన భక్తులు





**దేవరకద్ర, జనవరి 01 ప్రభాతవార్త:** జిల్లాలోని మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దావస్థానం ఆదివారం జనసంద్రాన్ని తలపించింది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా నలుమూలల నుండి భక్తులు స్వామి వారి దర్శనానికి అధికసంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా దేవస్థానం కోనేరులో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకొన్నారు. కొంతమంది తలనీలాలు సమర్పించారు. అలాగే దేవస్థానం అనుబంధ దేవాలయమైన శివాలయంలో కూడ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. వేడుకలను పురస్కరించుకొని స్వామి వారిని వివిధ రకరకాల పూలతో పాటు ఆబరణాలతో సర్వాంగ సుందరంగా అలంకించారు. అలాగే దిగువకొండ వద్దనున్న శ్రీ అలివేలు మంగతాయారు,శ్రీ నరసింహ్మస్వామి దావాలయాలలో కూడ భక్తులు పూజలు నిర్వహించారు. భక్తుల రాక సందర్బంగా దేవాలయాలలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఆయా దేవాలయాలలో భక్తులు తయ యోగక్షేమాల కోసం ప్రత్యేక పూజలు చేశారు.

## లయన్ జూలూరి రమేష్‌బాబుకు ఘన సన్మానం...



**కల్వకుర్తి, జనవరి 01, ప్రభాతవార్త:**లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, లయన్స్‌క్లబ్ కల్వకుర్తి ఎక్స్‌టెన్షన్ చైర్మన్ లయన్ జూలూరి రమేష్‌బాబును కల్వకుర్తి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆదివారం కల్వకుర్తి లయన్స్‌క్లబ్ చైర్మన్ లయన్ కలిమిచెర్ల రమేష్ ఆధ్వర్యంలో జూలూరి రమేష్‌బాబు నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా ఆయనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి స్వీట్లు తినిపించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, కోశాధికారి దుగ్గి వెంకటేష్, సత్యనారాయణ, అశోక్, రమేష్, రమణ, రాఘవేందర్, ప్రవీణ్, నరేష్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

## పెండింగ్ వేతనాలను చెల్లించాలి...

### గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేష్



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 01, ప్రభాతవార్త:**గత మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న గ్రామ పంచాయతీ వర్కర్ల వేతనాలు వెంటనే చెల్లించాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేష్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు సక్రమంగా వేతనాలు అందకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రోజువారి జీవనం గడవాలంటే కూడా అప్పులు తీసుకొని బతకాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. వెంటనే పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్, నాయకులు రాములు, రాజేష్ తదితరులు ఉన్నారు.

## నేడు న్యాయ సేవాధికార సంస్థ ప్రారంభం..



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 01,ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సోమవారం ఉదయం 9.30 గంటలకు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉజ్జల్ భూయాన్ వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించనున్నట్లు నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్ బాబు తెలిపారు. సోమవారం హైదరాబాద్ హైకోర్టు హాల్ నుంచి వర్చువల్ విధానం ద్వారా నాగర్‌కర్నూల్ జిల్లాతో పాటు పలు జిల్లాల న్యాయ సేవాధికార సంస్థలను ఏక కాలంలో ప్రారంభించనున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కోర్టు సముదాయ భవనంలో ఉదయం 9.30 గంటల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హైదరాబాద్ నుంచి రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థకార్య నిర్వహక అధ్యక్షులు జస్టిస్ పి.నవీన్ రావు, కోర్టు పరిపాలన, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస బి.విజయ్‌సేన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్, ఎస్పీ కె.మనోహర్, తాలూకా జడ్జీలు పాల్గొనున్నట్లు తెలిపారు.

## క్లాస్మెంట్ క్లబ్ కార్యక్రమాలకు

## రూ.1లక్ష విరాళం అందజేత..



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 01,ప్రభాతవార్త:**క్లాస్మెంట్ క్లబ్ కార్యక్రమాలకు వ్యవస్థాపక అధ్యక్షులు వాసా రాఘవేందర్ రూ.1లక్ష విరాళాన్ని ఆదివారం డీఈఓ గోవిందరాజులు సమక్షంలో క్లబ్ రాష్ట్ర కోశాధికారి వై. పరమేశ్వరయ్యకు క్లాస్మెంట్ క్లబ్ సభ్యులతో కలిసి అందించారు. ఈ సందర్భంగా రాఘవేందర్ మాట్లాడుతూ క్లాస్మెంట్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను అందరి సహకారంతో విజయవంతం చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా 11వ సారి వ్యక్తిగతంగా విరాళం అందించినట్లు ఆయన తెలిపారు. క్లబ్ కార్యక్రమాలకు విరాళం అందించిన వాస రాఘవేందర్‌ను డీఈఓతో పాటు క్లబ్ సభ్యులు అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ రాష్ట్ర అధ్యక్షులు దర్శి రాజయ్య, ఎంఈఓ భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు పోల శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు కందూరు లక్ష్మణస్వామి, పీఎస్‌టీ చంద్రమోహన్‌రెడ్డి, రమణకుమార్, ఖాజా, శ్రీనివాస్‌గౌడ్,రాజారెడ్డి, శ్రీధర్‌రావు, వెంకట్‌రాజు, క్లాస్మెంట్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి వేడుకలకు

# దేవాలయాల ముస్తాబు..






- నేడు ఉత్తరద్వారాల ద్వారం ద్వార దేవతామూర్తుల దర్శనం
- వైష్ణవాలయాలలో భక్తుల దర్శనాలకు ఏర్పాట్లు పూర్తి
- మన్యంకొండలో ఏర్పాట్లు పూర్తి..



**దేవరకద్ర, జనవరి 01 ప్రభాతవార్త:** జిల్లాలో సోమవారం జరుగు వైకుంఠ (ముక్కోటి) ఏకాదశి పర్వదిన వేడుకలకు ఆయా దేవాలయాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రధానంగా ధనుర్మాసంలో వైష్ణవాలయాలలో ఈ వేడుకలను విశేషంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ వైకుంఠ ఏకాదశి(ముక్కోటి) పర్వదిన వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేశారు.ఈ ఏకాదశి ముక్కోటి ఏకాదశిగా కూడ ప్రసిద్ధిచెందింది. ఏకాదశి సందర్భంగా ఆయా దేవాలయాలలో భక్తుల దర్శనాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

**ఏకాదశి విశిష్టత...**

హిందుమాసం మార్గశిర శుక్లపక్షంలో వచ్చే ఏకాదశిని వైకుంఠ ఏకాదశి అని అంటారు. వైకుంఠ ఏకాదశి అత్యంత ముఖ్యమైన వ్రతాలలో ఒకటి. ఏడాదిలో వచ్చే 23 ఏకాదశిలలో సమానంగా పరిగణించబడుతుంది. సాధారణంగా వైకుంఠ ఏకాదశిని ప్రతి ఏడాది డిసెంబరు,జనవరి నెలలో జరుపుకొంటారు. ఏకాదశి రోజు శ్రీ మహావిష్ణువు తన అంతరపురద్వారాన్ని తెరుస్తాడని ప్రగాడ విశ్వాసం. అత్యంత భక్తిశ్రద్దలతో ఉపవాసం ఆచరించడం ద్వార మోక్షాన్ని పొందడంలో ఈ ఉపవాసం సహాయపడుతుందని నమ్ముతారు. ఏడాది పొడవున వచ్చే అన్ని ఏకాదశిలలో ఈ ఏకాదశి(ముక్కోటి) చాలా ముఖ్యం.ఈ రోజు ఉపవాసం ఉండటం ద్వార మోక్షం ద్వారం దాటి స్వర్గానికి చేరుకొంటారని భక్తుల నమ్మకం. వైకుంఠ ఏకాదశి రోజు ఉపవాసం ఉండటం వల్ల ఒక వ్యక్తి శరీరం,ఆత్మ రెండింటిని కూడ ఆధ్యాత్మికంగా శుభ్రపరుస్తుందని కూడ నమ్ముతారు. ఏకాదశి రోజు శ్రీ మహావిష్ణువు గరువాహనదారుడై 3 కోట్ల దేవతలతో భూలోకానికి దిగి వచ్చి భక్తులకు దర్శనమిస్తాడు కాబట్టి దీనికి ముక్కోటి ఏకాదశి అని పేరు వచ్చిందంటారు. ఈ ఒక్క ఏకాదశి 3కోట్ల ఏకాదశులతో సమానమైన పవిత్రతను సంతరించుకోవడం ద్వారా దీనిని ముక్కోటి ఏకాదశి అని కూడ అంటారని పురాణాలు వివరిస్తున్నాయి.

**ఉత్తరద్వారం ప్రత్యేకత..**

ఈ రోజు ఉపవాసం ఉండి ఉత్తరద్వారం ద్వార మహావిష్ణువును దర్శించుకోవడం ద్వార వైకుంఠ ప్రాప్తి కలుగుతుందని,మిగిలిన 23 ఏకాదశిలు ఉపవాసం ఉన్నట్లేనని విష్ణుపురాణం చెబుతుంది.ఏకాదశిని స్వర్గద్వార ం అని కూడ పిలుస్తారు. వైకుంఠ ఏకాదశి రోజున రోజంతా ఉపవాసం ఉండటం వల్ల జీవితంలో ఓ వ్యక్తి ఎదుర్కొనే అడ్డంకులు పరిష్కరించబడుతాయని,శరీరం,మనసులో సానుకూల శక్తి ప్రభావం ఉంటుందని విశ్వసిస్తారు. ముక్కోటి ఏకాదశి శ్రీ మహావిష్ణువును ఆరాధించే వారు అధృష్ఠంగా బావిస్తారు. ఎందుకంటే భగవంతుని నివాసానికి వైకుంఠ ద్వారం ఈ రోజు తెరుచుకొంటుందని నమ్ముతారు. వైకుంఠ ఏకాదశి రోజున పవిత్రమైన ఉపవాసం పాటించే వారు మృత్యువుదేవతైన యమరాజును చూడకుండానే వైకుంఠంలోకి ప్రవేశిస్తారని నమ్ముతారు. ఏకాదశి రోజున ఉపవాసం ఉన్నవారు వైకుంఠాన్ని పొందుతారని, ఆ హహావిష్ణువు వరాన్ని ప్రసాదించాడని అంటారు. ఏకాదశి రోజు వైష్ణవాలయాలు వైకుంఠ ద్వారాన్ని దాటడానికి భక్తులకు ప్రవేశద్వారంగా పనిచేస్తాయి.

**మన్యంకొండలో ఏర్పాట్లు పూర్తి..**

జిల్లాలోని మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం జరుగు వైకుంఠ (ముక్కోటి) ఏకాదశి పర్వదిన వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా దేవస్థానంలో స్వామివారి శేషవాహనసేవ పూజా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఉదయం 6నుండి సాయంత్రం 6.30వరకు దేవస్థానంలో ఉత్తరద్వారం ద్వారం వైకుంఠ,ఉత్తరద్వారం ద్వార స్వామి వారి దర్శనముంటుందని దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,ఈఓ శ్రీనివాసరాజు తెలిపారు. కావున భక్తులు స్వామి వారిని ఉత్తరద్వారం ద్వార దర్శించుకొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## రవాణా రంగ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి..

### సిఐటియు జిల్లా అధ్యక్షుడు పాదిల రామయ్య డిమాండ్




సల్కర్‌పేట గ్రామంలో రవాణారంగ కార్మికుల సంఘర్షణ జీపు యాత్ర పోస్టర్‌ను విడుదల చేస్తున్న కార్మికులు

**బిజినేపల్లి, జనవరి 01 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్న 25 లక్షల మంది కార్మికుల పరిరక్షణకై సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ పబ్లిక్, ప్రైవేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పొదిల రామయ్య, కురుమూర్తిలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని సల్కర్‌పేట గ్రామంలోని ఆటో అడ్డా దగ్గర ఆదివారం రవాణా రంగ కార్మికుల సంఘర్షణ జీపుయాత్ర పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 3న ఖమ్మంలో ప్రారంభమై జనవరి 11న సంగారెడ్డిలో యాత్ర ముగింపు ఉంటుందన్నారు. ఆర్టీసిని పరిరక్షించి మోటార్ వాహనచట్టం 2019లో సవరణలు చేయాలని కోరారు. కేరళ రాష్ట్రంలోని సవారి యాప్ తరహా యాప్‌ను దేశవ్యాప్తంగా తీసుకురావాలని, పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరలు తగ్గించడమే కాకుండా, పెంచిన ఓవర్‌లోడ్ పెనాల్టీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రమాద భీమా సౌకర్యం 10 లక్షలు, అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా యాత్ర నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాకు జనవరి 5వ తేదీ మధ్యాహ్నం 2 గం.లకు యాత్ర చేరుకుని జిల్లా కేంద్రంలో ర్యాలీ అనంతరం సభ ఉంటుందని వారన్నారు. కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు రామచంద్రి, మల్లయ్య, ఆనంద్, శివ, పర్వతాలు, మహేష్, కృష్ణ, రమేష్, మైబూస్, ఉపేందర్, నాగేష్, మహేష్, భరత్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల బీజేవైఎం ప్రధాన కార్యదర్శిగా పురుషోత్తం ఎంపిక..



మండల బీజేవైఎం ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన పురుషోత్తం కు నియామకపత్రం అందజేస్తున్న దృశ్యం

**జల్లాఘణపురం,జనవరి 01 ప్రభాతవార్త:** జల్లాఘణపురం మండల బీజేవైఎం ప్రధాన కార్యదర్శిగా పురుషోత్తం ను ఎంపిక చేసినట్లు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు అనుజ్ఞ రెడ్డి తెలిపారు. ఆదివారం పెద్ద మందడి మండలం మోజర్ల గ్రామంలో బీజేపీ ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షులు ఎ.రాజవర్దన్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు అనుజ్ఞ రెడ్డి, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎంపికైన పురుషోత్తంకు నియామక పత్రాలు అందజేశారు. గద్వాల అసెంబ్లీ ఇన్చార్జ్ బి.కృష్ణ, బీజేపీ పార్టీలోకీ కొత్త వాళ్లని ఆహ్వానిస్తూ ప్రసంగించారు. అనంతరం వివిధ మండలాలకు సంబందించి యువ మోర్చ ప్రధాన కార్యదర్శులను నియమిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా మండల బీజేవైఎం ప్రధాన కార్యదర్శి పురుషోత్తం మాట్లాడుతూ నన్ను నమ్మి బాద్యతలు అప్పగించినందుకు ఎల్లవేళలా పార్టీకి విధేయులుగా బాద్యతను క్రమశిక్షణగా నిర్వహిస్తానని అన్నారు. బీజేపీ పార్టీ ఆదేశాల మేరకు అన్ని కార్యక్రమాలలో పాల్గొంటానని అన్నారు. గ్రామాలోనీ యువతు బీజేపీ పార్టీ లో చేరే విధంగా విస్తృతంగా అవగాహన కల్పిస్తానని అన్నారు. పార్టీ బలోపేతానికి అన్ని విధాలుగా కృషి చేస్తామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు.

## మన్యంకొండలో ఘనంగా స్వామివారి తిరుచ్చిసేవ..

### -అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు



మన్యంకొండలో తిరుచ్చిసేవ నిర్వహిస్తున్న పురోహితులు





**దేవరకద్ర, జనవరి 01 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు ఈ సేవ నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తుల హరినామశ్చరణ,కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్లి గర్భగుడిలోకి తీసుకెళ్లారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు. **అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు..** మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్భంగా స్వామి వారు తిరుచ్చిసేవ పై ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ పురేందర్‌కుమార్, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.తెలిపారు.

## అంబరాన్నంటిన నూతన సంవత్సర సంబురం..

### - కేకలు కట్‌చేసి వేడుకలు - దేవాలయాలలో పూజలు

**దేవరకద్ర, జనవరి 01 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో ఆదివారం నూతన సంవత్సర సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో పెద్ద ఎత్తున కేక్‌లు కట్‌చేసి వేడుకలను జరుపుకొన్నారు. అలాగే తయ యోగక్షేమాల కోసం ఆయా దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేశారు.కేక్‌ల కోసం ఆయా గ్రామాలలో ప్రజలు చాలా ఆసక్తి కనబరిచారు.దేవరకద్రతో పాటు కౌకుంట్లలో కేక్‌ల స్టాల్‌లను ఏర్పాటు చేశారు.



కౌకుంట్లలో ఏర్పాటు చేసిన కేక్ దాకాణం



## ఆగారం అయ్యప్ప స్వామి మహాపడి పూజ..



మహాపడిపూజలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు

**జల్లాఘణపురం,జనవరి 01 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆగారం గ్రామంలో ఆదివారం అయ్యప్ప స్వామి మహాపడి పూజను కపిల్ గురుస్వామి ఆధ్వర్యంలో భక్తిశ్రద్దలతో అయ్యప్ప స్వాములు ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామికి అభిషేకం చేస్తూభక్తులు తన్మయత్వంతో మునిగిపోయారు. అయ్యప్ప స్వాముల అఖండ భజనలు గ్రామస్తులను అలరించాయి. అయ్యప్పస్వామి శరణు ఘోష గ్రామంలో ప్రతిధ్వనించింది. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు అయ్యప్ప స్వాములు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చర్చిలో అన్నదాన కార్యక్రమం..



అన్నదానం నిర్వహిస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు

**శ్రీరంగాపురం,జనవరి 01 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తాటిపాముల గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రఘు యాదవ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా చర్చిలో క్రిస్టియన్ సోదరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాటిపాముల కాంగ్రెస్ అధ్యక్షులు రఘు యాదవ్, సీనియర్ నాయకులు రంజిత్ కుమార్, క్రిస్టియన్ సోదరులు, యువజన కాంగ్రెస్ నాయకులు చెర్రి, బద్రి, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నరాజమూర్ ఆంజనేయస్వామి

## హుండీ ఆదాయం రూ.7.78లక్షలు



**దేవరకద్ర,జనవరి 01 ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రధాన దేవాలయాలలోని ఒకటైన దేవరకద్ర మండలం చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి హుండీ ఆదాయం 7లక్షల 78వేల 67 రూపాయల ఆదాయం వచ్చింది. స్వామి వారి బ్రహ్మోత్సవాల తర్వాత హుండీని లెక్కించడం ఇదే మొదటిసారి. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ గోపాలచారి,ప్రధానఅర్చకుడు రాఘవేంద్రాచారి,మేనేజర్ ప్రసాద్,సర్పంచ్ జయమ్మ,దేవాదాయ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు, పురోహితులు,గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసిసి కార్యదర్శిని కలసిన డిసిసి అధ్యక్షుడు



**దేవరకద్ర,జనవరి 01 ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లో ఆదివారం ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్‌ను పాలమూరు జిల్లా డీసీసీ అధ్యక్షుడు జి.మధుసూధన్‌రెడ్డి(జియంఆర్) కలిశారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆయనను మధుసూదన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి సన్మానించారు. అలాగే మదుసూధన్‌రెడ్డిని కూడ సంపత్‌కుమార్ సన్మానించారు. అనంతరం ససంపత్‌కుమార్‌కు మదుసూధన్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## వెంకట బాలరామయ్య పాఠశాల విద్యార్థుల ఔధార్యం...

**40 మంది నిరుపేదలకు అన్నదానం**



**ఊర్కొండ, జనవరి01, ప్రభాతవార్త:** ఊర్కొండ మండల కేంద్రంలోని వెంకట బాలరామయ్య పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న రామ్‌చరణ్, శ్రీహరి, రామ్‌కోటిలు పాఠశాల ఉపాధ్యాయుల సహకారంతో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం ఊర్కొండపేట శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయంలో ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి 40 మంది నిరుపేదలకు అన్యం ప్యాకెట్లను అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఎంతో మంది నిరుపేదలు ఒక పూట అన్నం కోసం ఎంతో ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి వారి సమస్యలను ఉపాధ్యాయులు మాకు రోజు పాఠాల రూపంలో తెలియజేయడంతో నూతన సంవత్సరం రోజు వేడుకలు జరుపుకొని ఉదార ఖర్చులు చేయడం కంటే... అదే డబ్బులతో ఏదైన ఒక కార్యక్రమం చేపట్టాలని ఆలోచించి ఒక్క పూట భోజనం అయిన అందించాలనే ఉద్దేశ్యంతోనే నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. సేవా కార్యక్రమానికి సహకరించిన కరస్పాండెంట్ బాలరాజు, ఉపాధ్యాయులు రాము, సాయికుమార్, నీలవేణిలతో పాఠశాల ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్పీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు..



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 01, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలకు జిల్లా ఎస్పీ కే.మనోహర్ హాజరై కేక్ కట్ చేసి అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో అందరు అయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో మెలుగాలని, జిల్లాను తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్టికల్‌కు సంబంధించిన విషయాల్లో ప్రథమంగా ఉండే విధంగా కష్టపడి పనిచేయాలన్నారు. అంతకు ముందు ఎస్పీ రామేశ్వర్‌కు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలను పోలీసులు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు రామేశ్వర్, భరత్, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు తదితరులు ఉన్నారు.

## వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీదే హవా...



**వెల్దండ, జనవరి 01 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలను దేశ ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో సీఎం కెసిఆర్ టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్ పార్టీగా మార్చారని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో గోలి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల కష్టాలు తీర్చే పార్టీ బిఆర్ఎస్ పార్టీఅని దేశ ప్రజలందరూ బిఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ హవా కొనసాగుతుందని రాష్ట్రంలో మళ్లీ అధికారం కైవసం చేసుకోవడంతో పాటు కేంద్రంలో అధికారం చేపడతామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో లేవని ముఖ్యమంత్రి కెసిఆర్ కనివిని ఎరుగని పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రంలో దిగ్విజయంగా అమలు పరుస్తున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గోరటి శ్రీనివాసులు, సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, శ్రీనునాయక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన జంగయ్య యాదవ్



**వెల్దండ, జనవరి 01 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో జియాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నాయకత్వంలో కల్వకుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఆయనతో పాటు పలువురు అభినందనలు తెలియజేశారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న అదనపు కలెక్టర్లు





**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 01 ప్రభాతవార్త :** నూతన ఆంగ్ల సంవత్సరం 2023ను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరం 2023 సందర్భంగా ఆదివారం పలువురు జిల్లా అధికారులు ఉద్యోగ సంఘాల నేతలు, ఉద్యోగులు, జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావును కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి కోసం ఉద్యోగులు మరింత కృషి చేయాలని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో ఇప్పటివరకు జిల్లాలో ఎంతో అభవృద్ధిని సాధించడం జరిగిందని, ఇదే పంథాను కొనసాగిస్తూ జిల్లా మరింత వేగవంతంగా అభివృద్ధి చెందేలా అందరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వారిలో పలువురు జిల్లా అధికారులు, రెవెన్యూ ఉద్యోగుల సంఘం, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, డాక్టర్లు ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కేక్ కట్‌చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఢిల్లీ అధికార ప్రతినిధి మందకు శుభాకాంక్షల వెల్లువ



**ఇటిక్యాల, జనవరి 01 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొండేరు గ్రామంలో ఆదివారం నూతన సంవత్సరం సందర్భంగా ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం, ఆయన తనయుడు అలంపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఇంఛార్జి మంద శ్రీనాథ్‌కు అలంపూర్ నియోజకవర్గంలోని వివిధ మండల, గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి కొండేరు గ్రామంలోని నివాసంలో ఆయనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఢిల్లీ అధికార ప్రతినిధి మంద జగన్నాథం, మంద శ్రీనాథ్‌ను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జోగులాంబ ఆలయ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఆలయ చైర్మన్ నారాయణరెడ్డి, అలంపూర్ మాజీ ఎంపిపి సుదర్శన్‌గౌడ్, మాజీ సర్పంచ్ జయరాముడు, సుబ్బయ్యశెట్టి, మనోహర్‌రెడ్డి, మాజీ ఆలయ ధర్మకర్త చంద్రన్న, ఆయా గ్రామాల నాయకులు తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

### జిల్లా ఎస్పీకి నూతన సంవత్సర

## శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్, మార్కెట్ చైర్మెన్లు..



**వనపర్తి క్రైమ్, జనవరి 01 ప్రభాతవార్త:** జిల్లా పోలీసు కార్యాలయంలో ఆదివారం జిల్లా ఎస్పీ అపూర్వరావు కు వనపర్తి మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మెన్ పలుస రమేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, వార్డు కౌన్సిలర్‌లు బువనేశ్వరి, శ్యాం కుమార్, పాకనాటి కృష్ణ, బందారు కృష్ణ, లక్ష్మీ నారాయణలను కలిసి పూలబొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు..

**తెలంగాణ రాష్ట్రంలో వనపర్తి జిల్లాను అగ్రభాగంలో నిలపాలి...**

**విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి..**

**ప్రజల్లో పోలీసులపై ఉన్న గౌరవాన్ని మరింత పెంచాలి..**



ఎస్పీ అపూర్వ రావును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న మార్కెట్ కమిటీ చైర్మెన్ రమేష్ గౌడ్, మున్సిపల్ చైర్మెన్



ఎస్పీ కి నూతన సంవత్సవర శుభాకాంక్షలు తెలుపుతున్న ఆనంద్ రెడ్డి

**వనపర్తి క్రైమ్, జనవరి 01 ప్రభాతవార్త:** మంచిపనితీరు, శాంతి భద్రతల పరిరక్షణలో మరింత బాధ్యతాయుతంగా పని చేస్తూ జిల్లా పోలీసుశాఖను తెలంగాణ రాష్ట్రంలో అగ్రభాగంలో నిలపాలని జిల్లా ఎస్పీ కె.అపూర్వరావు సూచించారు. నూతనసంవత్సరం సందర్భంగా ఆదివారం జిల్లా పోలీసుకార్యాలయంలో ఎస్పీ కేక్ కట్ చేసి పోలీసు అధికారులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 2022 సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాలలో చాలా మార్పు తెచ్చిందని, పోలీసు శాఖ పట్ల ప్రజలలో చాలా గౌరవం ఉందని ఆ గౌరవాన్ని నిలిపే విధంగా విధి నిర్వహణ చేస్తూ ప్రజల ప్రాణాలను కాపాడడం లక్ష్యంగా వారు కోవిడ్ బారిన పడకుండా చేయగలిగామని తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని, ఆరోగ్య రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె సూచించారు. ఆరోగ్య పరిరక్షణలో భాగంగా నిత్యం యోగాల ఆంటి ఆరోగ్య సూత్రాలను పాటించాలని, మన ఉద్యోగాన్ని మనం ఎంత ప్రేమిస్తున్నామో అదే పద్ధతిలో జాగ్రత్తగా విధి నిర్వహణ చేసుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు అన్నిప్రాంతాల్లో వనపర్తి జిల్లాకు సంబందించిన పోలీసు అధికారులు విధి నిర్వహణ చేస్తున్నారని ఇది జిల్లాకు ఎంతో గర్వకారణమని ఆమె అభినందించారు. 2023లో మరింత సమిష్టిగా పని చేస్తూ మంచి ఫలితాలు, విజయాలను సాధిస్తూ జిల్లా పోలీసుల గౌరవం పొందే విధంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలి..

**-అందరికి విద్య అందాలన్నదే ఆమె లక్ష్యం... -ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణయ్య**



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి01, ప్రభాతవార్త:** అంటరానితనం, కుల వివక్ష వల్ల చదువుకు నోచుకొని బడుగు, బలహీన వర్గాల మహిళలకు పూర్వకాలంలోనే చదువు చెప్పి సమ సమాజ మార్పుకు కృషి చేసిన ఆధునిక భారతీయ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, మహామనిషి సావిత్రి బాయి పూలే అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణయ్య అన్నారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సీఎన్ఆర్ హైస్కూల్‌లో నెల పొడుపు సాహిత్య సాంస్కృతిక వేధిక ఆధ్వర్యంలో సావిత్రిభాయి పూలే 192వ జయంతి సందర్భంగా సంస్థ ప్రధాన కార్యదర్శి వహిద్‌ఖాన్ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీ విద్య విముక్తి కోసం, అనగారిన వర్గాల కోసం నిరంతరం కృషి చేసిన విపవకారిణి సావిత్రి బాయి పూలే అని ఆయన కొనియాడారు. 1848 జనవరి 1న పూణెలో మొట్ట మొదటి పాఠశాలను ప్రారంభించారని, మహిళల హక్కులే మానవ హక్కులని తొలిసారిగా నినదించి సత్యఒదక్ సమాజ్ అనే ధార్మిక సంస్థను దంపతులిద్దరు స్థాపించి సమరభేరి మోగించారన్నారు. కవి సమ్మేళనంలో 40 మంది కవులు, కవయిత్రులు సావిత్రి బాయి పూలే జీవితం, ఉద్యమంపై, కవితాగానం చేశారు. అంతకు ముందు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యక్షులు వనపట్ల సుబ్బయ్య, కందికొండ మోహన్, ఈశ్వరమ్మ, సువర్ణ, కల్వకోల్ మద్దిలేటి, దినకర్, కాశన్న, రఘురాములు, గోపాలాచారి, శ్రీనివాసాచారి, ప్రభాకర్, కృష్ణయ్య, నాగరాజు, గౌస్‌పాష తదితరులు ఉన్నారు.

# ఘనంగా మారోజు వీరన్న 60వ జయంతి..



మారోజు వీరన్న చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

**వనపర్తి టౌన్, జనవరి 01 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో వర్గకుల నిర్మూలన సిద్దాంతకర్త మారోజు వీరన్న 60వ జయంతిని టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజావాగ్గేయకారుడు రాజారామ్ ప్రకాష్ మాట్లాడుతూ వర్గ, కుల, నిర్మూలన పోరాట సిద్దాంతకర్త తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరిలూదిన నాయకుడు దళిత బహుజన ఉద్యమ స్ఫూర్తి బహుజన ప్రజాస్వామిక విప్లవ ఉద్యమ సిద్దాంతకర్త కామ్రేడ్ మారోజు వీరన్న అని అన్నారు. దేశంలో ఉన్న దళిత బహుజన వర్గాలకి స్ఫూర్తిదాయకరమని వ్యక్తి కుల సంఘాలు ఏర్పాటు చేసి అస్తిత్వ పోరాటాలకు ఆజ్యం పోశారని అన్నారు. మహనీయుల నుండి స్ఫూర్తిని చైతన్యాన్ని పొందుతూ వారి ఆలోచనలపే అడుగడుగున అభివృద్ధి పరుచుక్తుఊ బుద్దుడు, బసవేశ్వరుడు, కబీర్, సంత్‌రవిదాస్, వేమన, వీరబ్రహ్మం బహుజన మహనీయుల విపల్వాత్మక ఆలోచనలు మార్క్సిజంతో జతపరిచి అభివృద్ధి చేసిన బహుజన ప్రజాస్వామిక విపల్వ రథసారథి కామ్రేడ్ మారోజు వీరన్న బహుజన శ్రామిక ప్రజల రాజ్యాధికార సాధనలో ఎలుగెత్తిచాటాడని అన్నారు. మారోజు వీరన్న అసమానతలు దోపిడీ, పీడన, వివక్ష లేని సమాజాన్ని కోరుకున్నాడు. అస్తమించిన సూర్యుడు ఉదయించినట్లు మరణించిన వీరుడు మళ్లీ పుట్టినట్లు ఉషోదయపు వెలుగు రేఖ ప్రసరింప జేసి, వర్తమాన కాలంలో జరుగుతున్న ప్రతి పోరాటంలో, ఆందోళనలు, చర్చల్లోనూ, నిర్మాణంలోనూ, మారోజు ఆ వీరన్న ప్రతిపాదనలు ఉదయభానుడి కిరణాలల వేడిని పుట్టిస్తుంది ప్రజాస్వామిక తెలంగాణ కోసం తెలంగాణ కోసం పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా రాజారామ్ ప్రకాఫ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కవి పండితుడు బూరోజు గిరిరాజాచారి, కవి శ్రేష్టుడు వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటి నరసింహశర్మ, కవి గాయకుడు విభూది ఈశ్వర్, కళాకారుడు నందిమల్ల డప్పు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత అంబులెన్స్‌లు ఏర్పాటు

**6 అంబులెన్స్‌లను జెండా ఊపి ప్రారంభించిన ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి**



అంబులెన్స్‌లను ప్రారంభిస్తున్న రాఘువేందర్‌రెడ్డి

**కల్వకుర్తి, డిసెంబర్ 01, ప్రభాతవార్త:** ఆపదలో ఉన్న పేద ప్రజలకు మెరుగైన వైద్య కోసం కల్వకుర్తి నియోజకవర్గం నుంచి హైదరాబాద్, మహబూబ్‌నగర్ ప్రాంతాల ఆసుపత్రులకు వెళ్లేందుకు నిరుపేద ప్రజలకు సేవా చేయాలనే సంకల్పంతో అంబులెన్స్‌ను ప్రారంభించినట్లు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి పేర్కొన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆదివారం కల్వకుర్తి పట్టనంలోని ప్రభుత్వాసుపత్రి ఆవరణలో ఫౌండేషన్ సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు, ప్రజలతో కలిసి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి 6 ఉచిత అంబులెన్స్‌లను జెండాఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, వైద్యం, నిరుద్యోగ సమస్యనే ప్రధాన ఏజెండాగా పనిచేస్తున్నామన్నారు. అంతకు ముందు ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని సీపీఎస్ ఎం బీ చర్చీలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ సింధు, ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి, తర్నికల్ ఎంపీటీసీ పవణ్‌కుమార్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నిజామొద్దిన్, జేఏసీ నాయకులు సదానందంగౌడ్, బాల్‌రెడ్డి, మహిళ సం ఘం నాయకులు రేష్మ, రాజేశ్వరి, చర్చిల ఫాస్టర్లు, ఫౌండేషన్ సభ్యులు శ్రీపతిరాజు, గణేష్, హసన్, షఫీ శ్రీను, శివకృష్ణ, చంద్రశేఖర్, రమేష్‌నాయక్, కొండల్‌యాదవ్, జగన్, రాముల్, మహేష్, వెంకటరమణ, ఫెరోజ్, జగన్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

# ఉచిత శిక్షణ అభ్యర్థులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించిన జిల్లా ఎస్పీ అపూర్వరావు..




కానిస్టేబుల్ అభ్యర్థులను కలిసిన ఎస్పీ అపూర్వరావు

**వనపర్తి క్రైమ్, జనవరి 01 ప్రభాతవార్త:** జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అపూర్వరావు ఆదివారం జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్సై, కానిస్టూబుల్ ఉచిత శిక్షణ అభ్యర్థులతో కలిసి నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి అభ్యర్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 2023 నూతన సంవత్సరంలో మైన్స్ పరీక్ష ల్లో కష్టపడి చదివి పోలీసు ఉద్యోగాలు సాధించి తమ తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని అన్నారు. ప్రిలిమినరీ, దేహదారుఢ్య పరీక్షల్లో విజయం సాధించిన అభ్యర్థులు మైన్స్‌కు సర్వసన్నధం కావాలని అన్నారు ప్రిలిమినరీ, దేహదారుఢ్య అర్హత తమ విజయానికి మెట్లుగా మలుచుకొని అసలైన లక్ష్యాన్ని చేధించాలని సూచించారు. పేద పిల్లలు, ప్రభుత్వ ఉద్యోగాలో స్థిరపడేందుకు పోలీసు శాఖ ఎప్పటి కప్పుడు తగిన తర్ఫీదును ఉచితంగా అభ్యర్థులకు కందిస్తూ ప్రోత్సహిస్తుందని అన్నారు. చదువుకోసం, ఉద్యోగ అవకాశాల కోసం సమాజం నుండి వివిధ రూపాల్లో ఎప్పటికప్పుడు ప్రోత్సాహం అందుతుందని దానిని అందిపుచ్చుకొని కొని అనుకున్న గమ్యానికి చేరుకోవాలని ఉచిత శిక్షణ అభ్యర్థులకు తెలిపారు.

## అయ్యప్ప అన్నదానానికి ఎన్ఆర్ఐ విరాళం

**కొత్తకోట, జనవరి 01 ప్రభాతవార్త :** పట్టణంలోని అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి ఎన్ఆర్ఐ ప్రతిమ సుదర్శన్ దంపతులు రూ. 651 డాలర్లు (భారత కరెన్సీ ప్రకారం 51 వేలు) ఆదివారం అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు దూరం నాగరాజుకు అందజేవారు. అమడబాకుల గ్రామానికి చెందిన ఆ దంపతులు శ్యామ్‌సుందర్‌గౌడ్ సూచన మేరకు అన్నదానానికి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో అయ్యప్పస్వాములు లింగేశ్వర్, గంగాధర్‌శెట్టి, నటరాజన్, వేముల సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు



**కొత్తకోట, జనవరి 01 ప్రభాతవార్త :** ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా పట్టణంతో పాటు మండలంలోని వివిధ ఆలయాల్లో భక్తులతో కిటకిటలాడాయి. మండలంలోని శ్రీదత్త కోటిలింగేశ్వర ఆలయం, పామాపురంలోని రామేశ్వరాలయంతో పాటు పట్టణంలోని రామాలయంలో వెకువజాము నుండి భక్తులు ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజాము నుండి భక్తులు ఆలయంలో క్యూలైన్‌లో వేచి ఉన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో శేఖరయ్య, మహేశ్వర్, అర్చకులు జగదీశ్వర్, అనిల్ పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చల్లాకు శుభాకాంక్షలు తెలిపిన ఆర్. కిశోర్



**ఇటిక్యాల, జనవరి 01 ప్రభాతవార్త :** నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ఆర్. కిశోర్, మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకటరామిరెడ్డిని ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు భరత్‌కుమార్‌రెడ్డి, తిమ్మారెడ్డి తదితరులు ఉన్నారు.

## మంత్రి నిరంజన్ రెడ్డిని సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు..



మంత్రిని సన్మానిస్తున్న మండల నాయకులు

**శ్రీరంగాపురం, జనవరి 01 ప్రభాతవార్త:** మండల బీఆర్ఎస్ నాయకులు వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి మంత్రిని శాలువాతో సన్మానించడం జరిగింది. బీఆర్ఎస్ మండల నాయకులు మాట్లాడుతూ మంత్రి నిరంజన్ రెడ్డి హయాంలోనే వనపర్తి జిల్లా అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధి చెందుతుం దని, ఈ నూతన సంవత్సరంలో కూడా మరింత అభివృద్ధి చేస్తారని ఆశిస్తున్నమని అన్నారు. కాలంతో పోటీ పడుతూ మీరు మెరుపు వేగంతో చేసే అభివృద్ధి యజ్ఞంలో మేము కూడా ఎల్లప్పుడూ మీకు అండగా, తోడుగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ వనపర్తి జిల్లా మీడియా సెల్ కన్వీనర్ దాడి యోగానందారెడ్డి, వనపర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ డా.లతీఫ్, తెరాస గ్రామ నాయకులు గంధం విష్ణు, చింతకుంట రంగ, చెన్నయ్య, కురుమన్న, లక్ష్మణ్, ఆంజనేయులు, శ్రీరంగాపురం పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు మహేష్ గౌడ్, కురుమయ్య, తదితరులు ఉన్నారు.

# నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని సన్మానించిన రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులు..



మార్కెట్ కమిటీ సభ్యులను సన్మానిస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులు

**వనపర్తి టౌన్, జనవరి 01 ప్రభాతవార్త:** వనపర్తి మార్కెట్ చైర్మెన్ రమేష్ గౌడ్ పాలకవర్గాన్ని ఘనంగా ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ అధ్యక్షతన జరిగింది. మార్కెట్ కమిటీ చైర్మెన్ రమేష్ గౌడ్, డైరెక్టర్లు సూర్యవంశం గిరిరెడ్డి, యుగంధర్ రెడ్డి, శంకరమ్మ, పరంజ్యోతి, బాలకృష్ణ, చీర్ల శ్రీనివాసులు, డా.లతీఫ్ లను సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్లు కాగితాల లక్ష్మీనారాయణ, బండారు కృష్ణ, మంగళం తిరుమల్, ప్రేమ్‌నాథ్ రెడ్డి, ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రెహమాన్, సోఫి, ప్రధాన కార్యదర్శి కోటయ్య, వనపర్తి జిల్లా అధ్యక్షులు రామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ చారి, సత్య, నగర్ ఉపేందర్, రామచంద్రారెడ్డి, రాఘవ రెడ్డి, రాచర్ల గోపి, చుక్కా రామన్ గౌడ్, దేవర్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వనపర్తి మాజీ సైనికుల అసోసియేషన్ 2023 నూతన సంవత్సర క్యాలెండర్ ని మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ సైనిక సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు శ్రీనందకుమార్, ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు అశోక్, సెక్రటరీ శ్రీనివాసులు, కోషాదికారి నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బేడ బుడగ జంగాలు..

**వనపర్తి టౌన్,జనవరి 01 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని యూత్ ఫెడరేషన్ జిల్లా యూత్ అధ్యక్షులు కడమంచి శేఖర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కి పూలబొకేతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సిరిగిరి మన్యం, రాష్ట్ర వర్కింగ్ ఎడవల్లి వీరప్ప, జిల్లా



అధ్యక్షుడు విభూతి నారాయణ, జిల్లా కమిటీ సభ్యుడు సిరివాటి మురళి, సీరువాటి విజయుడు, రాష్ట్ర కోఆర్డినేటర్ కడమంచి ఆనంద్, 8వ వార్డు ఎస్సీ సెల్ అధ్యక్షులు విభూతి చంద్రయ్య, 8వ వార్డు ఉపాధ్యక్షులు అశ్వ వెంకటేష్, మండల యూత్ అధ్యక్షుడు సిరివాటి కృష్ణయ్య, 9వ వార్డు ఎస్సీ సెల్, జిల్లా సహకారదర్శి సిరివాటి కురుమయ్య, సిరిగి శ్రీనివాసులు, యూత్ కమిటీ సభ్యులు విభూతి రమేష్, కొండపల్లి నీలకంఠం తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు మున్సిపల్ చైర్మెన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మెన్ పలుస రమేష్ గౌడ్, గంధం పరంజ్యోతి, కౌన్సిలర్లు పాకనాటి కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

**ఇటిక్యాల,జనవరి 01 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుక సందర్భంగా ఎర్రవల్లి సర్పంచ్ రవి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. వేడుకకు ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్‌రెడ్డి హాజరై కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్‌రెడ్డిని శాలువాతో సర్పంచ్ రవి సన్మానించారు. కార్యక్రమంలో వెంకటన్న, రవి, అంజి, బీమపల్లి, పరశురాం, కృష్ణ, జయరాం, తిరుపతి, నాగన్న, జమాల్ తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన ఉపసర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షులు

**రాజాపూర్,జనవరి 01 ప్రభాతవార్త :** జడ్చర్ల ఎమ్మెల్యే డా.సి. లక్ష్మారెడ్డిని మండల ఉపసర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షులు మొగిలి మైపాల్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2022 చేదు జ్ఞాపకాలను మరిచిపోయి నూతన సంవత్సరంలో మంచి విజయాలను సాధించి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని మైపాల్ కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లక్ష్మయ్య, చెన్నయ్య, ఆంజనేయులు, చెన్నయ్య పాల్గొన్నారు.



## ఘనంగా అభిమన్యు యువసేన సభ్యుల పుట్టినరోజు వేడుకలు

**రాజాపూర్,జనవరి 01 ప్రభాతవార్త :** మండలంలోని తిరుమలాపూర్ గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ నాయకులు, డిప్యూటి సర్పంచ్, అభిమన్యు యువసేన సభ్యులు కేతావత్ శంకర్‌నాయక్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో యువసేన సభ్యులు దాసునాయక్, వాయిల్కుంట శంకర్‌నాయక్, రాఘవపూర్ రవిందర్, నర్సంపల్లి తండావాసులు, టిఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## చించోడ్ అభిమన్యురెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షులు

**రాజాపూర్,జనవరి 01 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డిని మండల ఉపసర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షులు మొగిలిమైపాల్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాత సంవత్సరం 2022 చేదు జ్ఞాపకాలను మరిచిపోయి నూతన సంవత్సరంలో మంచి విజయాలను సాధించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లక్ష్మయ్య, చెన్నయ్య, ఆంజనేయులు, చెన్నయ్య పాల్గొన్నారు.



## క్లాస్మెంట్ క్లబ్ కార్యక్రమాలకు రూ.1లక్ష విరాళం అందజేత..

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 01,ప్రభాతవార్త:** క్లాస్మెంట్ క్లబ్ కార్యక్రమాలకు వ్యవస్థాపక అధ్యక్షులు వాసా రాఘవేందర్ రూ.1లక్ష విరాళా న్ని ఆదివారం డీఈఓ గోవిందరాజులు సమక్షంలో క్లబ్ రాష్ట్ర కోశాధికారి వై. పరమేశ్వ రయ్యకు క్లాస్మెంట్ క్లబ్ సభ్యులతో కలిసి అందించారు. ఈ సందర్భంగా రాఘవేందర్ మాట్లాడుతూ క్లాస్మెంట్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను అందరి సహకారంతో విజయవంతం చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా 11వ సారి వ్యక్తిగతంగా విరాళం అందించినట్లు ఆయన తెలిపారు. క్లబ్ కార్యక్రమాలకు విరాళం అందించిన వాస రాఘవేందర్‌ను డీఈఓతో పాటు క్లబ్ సభ్యులు అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ రాష్ట్ర అధ్యక్షులు దర్శి రాజయ్య, ఎంఈఓ భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు పోల శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు కందూరు లక్ష్మణస్వామి, పీఎస్‌టీ చంద్రమోహన్‌రెడ్డి, రమణకుమార్, ఖాజా, శ్రీనివాస్‌గౌడ్,రాజారెడ్డి, శ్రీధర్‌రావు, వెంకట్‌రాజు, క్లాస్మెంట్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఆనందగిరి గుట్ట... ఆలయాల అడ్డ..!



లక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయం



పురాతన వెంకటేశ్వస్వామి దేవాలయం

బిజినేపల్లి, జనవరి 01 ప్రభాతవార్త : **బిజినేపల్లి ఆనందగిరి గుట్ట** ఆధ్యాత్మిక శోభతో నిత్యం కళకళలాడుతూ ఆలయాల అడ్డగా రూపు సంతరించుకుంది. నాగర్‌కర్నూల్ జిల్లాలోని బిజినేపల్లి గ్రామానికి చారిత్రక గుర్తింపు ఉంది. కాకతీయుల సామంత రాజ్య రాజధాని వర్ధమానపురం నేటి నందివడ్డెమాన్ నుంచి ఈ ప్రాంతాన్ని పాలించారు. కాకతీయ వంశీయులు దాదాపు వెయ్యి ఏళ్ల క్రితం నంది వడ్డెమాన్‌లో నిర్మించిన ఆలయాల్లో బిజినేపల్లి గ్రామం నుండి భక్తులు భజనలు చేసేందుకు వెళ్లేవారు. భజనపరులు ఉండే గ్రామంగా, భజనపల్లెగా తొలినాళ్లలో పిలవబడింది. కాలక్రమేణా భజనపల్లిగా పిలవబడి ప్రస్తుతం బిజినేపల్లిగా స్థిరపడింది. బిజినేపల్లి గ్రామంలోని ఆనందగిరి గుట్టపై అప్పటి కాకతీయ రాజులు ఈ ప్రాంతంలోని ఆలయాల్లో ఎక్కడ లేని విధంగా శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయ నిర్మాణంతో పాటు శ్రీచక్రం చెక్కిన ఏకైక ఆలయంగా ప్రసిద్ధి చెందింది. ఇదే ఆనందగిరి గుట్టపై ఈ మధ్య కాలంలో నూతనంగా అయ్యప్పస్వామి ఆలయం, బీరప్పగుడి, శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయం, విశ్వకర్మ ఆలయం, శివాలయాలతో ఇతర చిన్నచిన్న ఆలయాలలో భక్తులు నిత్యం పూజలు చేస్తుండడంతో గుట్టపై ఆధ్యాత్మిక శోభ విరాజిల్లుతుంది. దినదినాభివృద్ధి చెందుతున్న ఆనందగిరి గుట్టపై ఉన్న ఆలయాలకు వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన ఆర్థిక, వస్తు సాయం అందించేందుకు దాతలు భక్తులు ముందుకు రావాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు దాతల సహకారంతో ఆలయాల అభివృద్ధి కోసం కృషి చేయడం అభినందనీయం. గుట్టపైకి చేరుకునే రోడ్డు ఆధునీకరణ, విద్యుత్ దీపాల ఏర్పాటు, భక్తులకు వసతి గృహాల నిర్మాణం, కళ్యాణ మండపం వంటి అభివృద్ధి పనులకు అవసరమైన సహాయ సహకారాలు ప్రజాప్రతినిధులు, వ్యాపారులు, భక్తులు చేయాలని ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు కోరుతున్నారు.



**ప్రతి ఒక్కరికి భక్తి భావన అలవడాలి**

**కుబిరెడ్డి తిరుపతిరెడ్డి, ఆలయ కమిటి చైర్మన్,బిజినేపల్లి**

గ్రామంలోని ఆలయాలను అభివృద్ధి చేయడంతో పాటు ప్రతి ఒక్కరికి భక్తి భావన అలవడేందుకు కృషి చేస్తాం. నిత్యం ఆలయాలకు వచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల రోజువారి పనుల్లో గురయ్యే ఒత్తిడిని, మానసిక సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చని, దైవ సన్నిధిలో మనసు ఎంతో ప్రశాంతంగా ఉంటుందని తద్వారా తమ పన్లో చురుకుగా ఉండి విజయం సాధిస్తారు.



**ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి**

**కావలి నిరంజన్, ఆలయ కమిటి ప్రధాన కార్యదర్శి,బిజినేపల్లి**

బిజినేపల్లి ఆనందగిరి గుట్టపై నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి. ఎంతో పేరున్న ఆనందగిరి గుట్టపై వ్యయ ప్రయాసాలకు ఓర్చి నిర్మించిన నూతన ఆలయ అభివృద్ధిలో గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు తమవంతు సహాయ సహకారాలు అందించి అభివృద్ధికి బాటలు వేయాలి.ముందు తరాల వారికి ఆధ్యాత్మికత భావాలను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా పాటుపడాలి.

# వెంకటేశ్వరస్వామికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు

### కెసిఆర్ దేశ ప్రధాని కావాలని వెంకటేశ్వరస్వామికి ఎమ్మెల్యే మొక్కు

**ఇటిక్యాల,జనవరి 01 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో 8 ఏళ్లుగా తెలంగాణ అభివృద్ధి పథంలో పయనిస్తుందని అలాగే దేశ వ్యాప్తంగా తెలంగాణ లాంటి పథకాలు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెడతారని వచ్చే ఎన్నికల్లో దేశ ప్రధానిగా కెసిఆర్‌ను చూడాలని వెంకటేశ్వరస్వామిని కోరుకున్నట్లు అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పెద్దదిన్నె గ్రామంలో శ్రీ వెంకటేశ్వర్స్వామి జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి కళ్యాణోత్సవానికి అలంపూర్ ఎమ్మెల్యే దంపతులు హాజరై ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్రహాంకు ఆలయ ధర్మకర్త జయసింహయ్య అర్చకులు, సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంకటేశ్వరస్వామికి పట్టు వస్త్రాలు సమర్పించడం నా అదృష్టంగా భావిస్తున్నానని ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని భగవంతున్ని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం స్వామివారి నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే బిఆర్ఎస్ నాయకులు ఆవిష్కరించారు. అదేవిధంగా వెంకటేశ్వరస్వామి జాతర బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని స్వామివారి కళ్యాణోత్సవాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణ్సోవానికి చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొని కన్నులారా తొలగించి స్వామివారి కృపను పొందారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు డా. అజయ్, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, సర్పంచ్‌లు వీరన్న, మధునాయుడు, ఎంపిటిసి తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సర్వారెడ్డి, చంద్రగౌడ్, వేణుగోపాల్ నాయుడు, తిరుమలరెడ్డి, నడిపెన్న, వెంకటన్న, ఆయా గ్రామాల నాయకులతో తదితరులు పాల్గొన్నారు.



పెద్దదిన్నెలో వెంకటేశ్వర స్వామికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న అలంపూర్ ఎమ్మెల్యే దంపతులు



భక్తులనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే

# బిజెపిలో చేరిన యువకులు, మహిళలు..



మాట్లాడుతున్న డా. ఎద్దుల రాజవర్ధన్‌రెడ్డి



పార్టీలో చేరిన యువకులు, మహిళలు

**పెద్దమందడి,జనవరి 01 ప్రభాతవార్త :** పెద్దమందడి మండలంలోని మద్దిగట్ల గ్రామంలో భారతీయ జనతా పార్టీలో పెద్ద ఎత్తున యువకులు,మహిళలు చేరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. ఎద్దుల రాజవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కుటుంబ పాలనను పారదోలడానికి అవినీతి ప్రభుత్వాన్ని సాగనంపాలని ప్రభుత్వం ఇచ్చిన హామీలు గాలికి వదిలేసిందని లక్ష రూపాయల రుణమాఫీ, ఎరువులు, రైతు సబ్సిడీలు నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూంలు దళితులు మూడెకరాలు, మాటలు హామీలకు సరిపోయింది తప్ప అమల్లోకి రాలేదని దేశ ప్రధాని నరెంద్రమోడీ రోజుకు 18 గంటలు ప్రజల కోసం పని చేస్తున్నాడు.రైతుల కోసం అడుగు పిండి కోసం మూడు వేల సబ్సిడి ఇస్తున్నారన్నారు. కరోనా కాలం నుంచి ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా బియ్యం అందిస్తుందని గ్రామ పంచాయతీలకు డైరెక్టుగా నిధులు కూడా ఇస్తుందన్నారు. ఇవన్ని మర్చిపోయి అంతా నేనే చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పుకోవడం సిగ్గుచేటని నరెంద్రమోడీ పరిపాలన పథకాలను చూసి గ్రామంలో బిజెపి వైపు యువకులు, మహిళలు పార్టీలో చేరుతున్నారని చెప్పారు. యువమోర్చా అధ్యక్షులు అనుజ్ఞరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గద్వాల అసెంబ్లీ ఇంచార్జి బి. కృష్ణ, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కో కన్వీనర్ జింకల కృష్ణయ్య,జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శి బుడ్డన్న, జిల్లా ప్రధాన కార్యదర్శిలు కొత్తకాపు మాధవరెడ్డి, నారాయణ, జిల్లా అధికార ప్రతినిధ పెద్దరాజు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్‌గౌడ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ విజయ్, మండల అధ్యక్షులు ఎస్. రమేష్, జిల్లా మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షులు బాబన్న, మండల ప్రధాన కార్యదర్శి అశోక్, జిల్లా యువమోర్చా కార్యవర్గ సభ్యులు తిరుపతయ్య, మండల కార్యదర్శి శంకర్‌గౌడ్, విట్టల్‌రెడ్డి, బాలరాజు, అనిల్, చాకలి వెంకటయ్య,కార్యక్రమంలో డిజె రవి, బి. రమేష్, చందు, అంజి, కుమార్, లక్ష్మణ్, పురుషోత్తం,ఆంజనేయులు, ఆనంద్,రాములు, నాగన్న, ప్రవీణ్, నరేష్, తదితరులు పార్టీలో చేరడం జరిగింది.

# క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 01 ప్రభాతవార్త :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు సుదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్‌పార్టీ విద్యార్థి విభాగం నాయకులు గణేష్, పవన్, జావీద్, మహేష్, అభిషేక్, సురేష్ పాల్గొన్నారు.



మంత్రిని సన్మానిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**మంత్రిని సన్మానించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు**

మహబూబ్‌నగర్ రూరల్ మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామ శాఖల అధ్యక్షులు, కార్యదర్శిలు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌కు తరలివెళ్లారు. అక్కడ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను మర్యావపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఆయనను ఘనంగా సన్మానించారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థినిని అభినందించిన మంత్రి



విద్యార్థినిని అభినందిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 01 ప్రభాతవార్త :** తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న మహబూబ్‌నగర్‌కు చెందిన నేనావత్ హరిష్మిత రాథోడ్‌ను ఆదివారం రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ హైదరాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో అభినందించారు. హైదరాబాద్‌లో డిసెంబర్ 29,30 తేదీల్లో జరిగిన 3వ సబ్ జూనియర్ ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో సైబర్ టీం గేమ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా మంత్రి అభినందించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సీఎం కెసిఆర్ సహకాంతో రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. క్రీడా పాఠశాల విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటి రాష్ట్రానికి పేరు తేవాలని ఆకాంక్షించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో అంతర్జాతీయ స్థాయిలో క్రీడా పతకాలు సాధించే క్రీడాకారులను, కోచ్‌లను ఎంతో ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో 2 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నామన్నారు. నగదు పురస్కారాలను గణనీయంగా పెంచామన్నారు. నేనావత్ హరిష్మిత రాథోడ్ భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని మంత్రి కోరారు.

## గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి

### ఏఎంసి డైరెక్టర్ బోయ శ్రీశైలం

**రాజాపూర్,జనవరి 01 ప్రభాతవార్త :** గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలని కుచ్చర్‌కల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, ఎఎంసి డైరెక్టర్ బోయ శ్రీశైలం పాల్గొన్నారు. ఆదివారం ఈ మేరకు కుచ్చర్‌కల్ గ్రామ వాలీబాల్ క్రీడాకారులకు వాలీబాల్ నెట్ అందజేసినట్లు ఆయన తెలిపారు. గ్రామీణ క్రీడాకారులను క్రీడల్లో రాణించేందుకు పలువురు సహకరించాలని ఇందులో భాగంగానే తాను వాలీబాల్, నెట్ బహూకరించినట్లు బోయ శ్రీశైలం పేర్కొన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ముస్ముందు మరింత సహాయ సహకారాలు వారికి అందజేస్తానని ఈ సందర్భంగా ఎఎంసి డైరెక్టర్ శ్రీశైలం తెలిపారు. తాము అడగగానే స్పందించి వాలీబాల్ నెట్ అందజేయడంతో పలువురు క్రీడాకారులు శ్రీశైలంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



వాలీబాల్ నెట్ అందజేస్తున్న దృశ్యం